www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 12 అక్టోబర్ 2024
5



జిల్లా స్థాయి చెస్ పోటీల్లో ఆలమూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అమలాపురంలో జరిగిన జిల్లాస్థాయి చెస్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన అండర్ -15 విభాగానికి చెందిన విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. బాలికల విభాగంలో గెద్దాడ దేవి అక్షయ ప్రథమ, ఆశ్రయ తృతీయ స్థానాలు, పితాని సాయి లిఖిత నాలుగో స్థానాన్ని, అలాగే బాలుర విభాగంలో పితాని జ్ఞాన సత్య కార్తీక్ తృతీయ స్థానం సాధించి ఈనెల 15న గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దీంతో ఆలమూరు చెస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఒంటిపల్లి పాపారావు, తదితరులు విద్యార్థులను అభినందించారు.


విజేతలనుఅభినందిస్తున్న ఆలమూరు ప్రముఖులు

వాలంటీర్ల ఊసెత్తని సర్కారు

- 4 నెలలు గడిచినా పట్టించుకోని సర్కారు
- హామీ అమలు చేయాలంటూ డిమాండ్లు
- జాబ్‌చార్ట్, బకాయి వేతనాలూ చెల్లించని వైనం



ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

వాలంటీర్లు లేకపోతే పనులు కావు అన్నారు. తాము నియమించిన వాలంటీర్లు లేకపోతే అసలు పింఛన్ల పంపిణీ అసాధ్యం అని గత ప్రభుత్వంలో ఉన్నవారు చెప్పారు. అలాంటిది ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా ఈ రోజు వాలంటీర్లు లేకుండా సచివాలయం సిబ్బంది, వివిధ శాఖల సిబ్బందిని ఉపయోగించుకుని పింఛన్ల పంపిణీ చేపట్టారు. గత ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీ సమయంలో కొందరు వాలంటీర్లు లబ్ధిదారుల వద్ద రూ.100 తక్కువ కాకుండా తీసుకునేవారని ఫిర్యాదులు వచ్చాయని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ ఏడాది జులైలో గొల్లప్రోలులో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వాలంటీర్ల విషయంలో అప్పట్లో చేసిన వ్యాఖ్యలు చర్చినీయాంశంగా మారాయి. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు అధికారంలోకి వచ్చిన తర్వాత చెబుతున్న మాటలకు పొంతన ఉండకపోవడంతో వాలంటీర్లు తమ భవిష్యత్తు ఏమిటని ఆవేదన వెలిబుచ్చుతున్నారు. కూటమి సర్కారు హయాంలో తమ భవిష్యత్ గాలిలో వేలాడుతోందని గత నాలుగు నెలలుగా తమ భవిష్యత్తు ఎటూ తేల్చకపోవడంతో ఎలా బ్రతకాలని పాలకులను వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ భద్రత కోరుతూ ఆందోళనకు సిద్ధపడుతున్నారు. కూటమి నేతల హామీల అమలు కోసం పట్టుపడుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఉన్న పంచాయతీల్లో 1,271 గ్రామ సచివాలయాలు, పట్టణ, నగర పంచాయతీలు, నగరాల్లోని 319 వార్డుల్లో 1,116 వార్డు సచివాలయాలను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి 50 కుటుంబాలకు ఒక గ్రామ వాలంటీర్ ను, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 100 కుటుంబాలకు వార్డు వాలంటీర్లను నియమించారు. ఆయా కుటుంబాల పరిధిలో ప్రభుత్వం తరఫున సేవలు అందించేవారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వీరి ద్వారా గత ప్రభుత్వం అమలు చేసింది.

ఇదిలా ఉండగా తాము అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని, ఎవరూ రాజీనామాలు చేయొద్దని, అంతేకాక ప్రభుత్వాన్ని స్థాపించిన తర్వాత వాలంటీర్లను కొనసాగిస్తూనే రూ.10 వేలు వేతనం ఇస్తామని ఎన్నికల ప్రచారం సందర్భంగా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగుసార్లు మంత్రివర్గ సమావేశాలు జరిపారు. ఇప్పటివరకు వాలంటీర్ వ్యవస్థ కొనసాగింపుపై ఎటువంటి చర్చ జరపలేదు. అయితే వీరిని స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఇప్పించి నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది అవసరమైన వారిని సర్దుబాటు చేస్తామని ప్రభుత్వ పెద్దల హామీ ఇచ్చారు. నాలుగు నెలలు గడిచినప్పటికీ వాలంటీర్లను కొనసాగించడంపై నేటికీ ఎటువంటి స్పష్టతా లేదు.

ఎదురుచూపులు

గత వైసిపి ప్రభుత్వ హయాంలో నియమించబడిన వాలంటీర్లను ప్రతి సంవత్సరం రెన్యువల్ చేస్తూ వచ్చారు. అయితే ఎన్నికలకు ముందు హైకోర్టు ఆదేశాలతో వీరి కాల పరిమితిని రెన్యువల్ చేయలేదు. దీంతో వీరి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. దీంతో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కోసం వీరికి ఎదురుచూపులే మిగిలాయి. గత ప్రభుత్వం కొంతమంది వాలంటీర్లను బలవంతంగా రాజీనామా చేయించింది. ఇందులో కొందరు స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఇతర ఉపాధి మార్గాల వైపు వెళ్లిపోయారు. కొందరు రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో పలువురు బలవంతంగా రాజీనామాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు వాలంటీర్ల సేవలపై ఆధారపడిన ప్రజలు ఇప్పుడు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం సచివాలయాలు, మండల కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడింది. వాలంటీర్ల వ్యవస్థలో 85 శాతం మంది గృహిణులే ఉన్నారు. దూరంగా వెళ్లి ఎటువంటి పనులు చేసుకోని వాళ్ళు ఇంటి వద్ద ఉంటూ స్థానికంగా వాలంటీర్లుగా పనిచేసేవారు. దీని ద్వారా కొంతైనా ఆసరా ఉండేదని, కుటుంబ పోషణకు ఉపయోగపడేదని పలువురు మహిళా వాలంటీర్లు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం తమను కొనసాగించడంపై నేటికీ స్పష్టత ఇవ్వకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వాలంటీర్లను కొనసాగించాలి



గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు మాకు కేటాయించిన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి సేవలు అందించగలిగాం. అధికారంలోకి వచ్చిన వెంటనే మమ్మల్ని కొనసాగిస్తాము అని హామీ ఇచ్చినా నేటికి అమలు చేయలేదు. కావునా వాలంటీర్లు అందరినీ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలి.

- కూనిరెడ్డి రవికుమార్, వాలంటీర్, పెద్దాపురం మండలం

ఉద్యోగ భద్రత కల్పించాలి



ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్లు అందరికీ ఉద్యోగం భద్రత కల్పించాలి. అందర్నీ కొనసాగించాలి. రూ.10 వేలు వేతనం ఇస్తామన్న హామీను తక్షణమే అమలు చేయాలి. అలాగే 4 నెలల బకాయి వేతనాలను విడుదల చేయాలి. బలవంతంగా రాజీనామాలు చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- నందీశ్వరరావు,వాలంటీర్, గొల్లప్రోలు

అవసరం అయితే ఉద్యమిస్తాం



ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీను అమలు చేయడం కోసం ఉద్యమిస్తాం. ఈ నెల 28న కాకినాడ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి వాలంటీర్లు అందర్నీ కొనసాగించాలి.

- వరుణ్ కుమార్, వాలంటీర్, ఉండూరు సామర్లకోట మండలం

పిడిఎఫ్ అభ్యర్థి గోపిమూర్తిని గెలిపించాలి

ఎంఎల్‌సి ఐవి పిలుపు

ప్రజాశక్తి - అమలాపురంసిటీ

ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి బొర్రా గోపిమూర్తిని బలపరచాలని తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఐళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) పిలుపునిచ్చారు. అమలాపురం యుటిఎఫ హోమ్ నందు శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి ఐవి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలంటే పిడిఎఫ్ కు చెందిన ఎంఎల్‌సి అభ్యర్థి గోపిని గెలుపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చట్టసభల్లో ఉపాధ్యాయ సమస్యలకు గొంతెత్తి పోరాటం చేయాలంటే పిడిఎఫ్ తరపున ఎంఎల్‌సి అభ్యర్థి గోపిని గెలిపించి చట్ట సభలకు పంపాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

ఉపాధ్యాయులను కలిసిన 'బొర్రా'

కొత్తపేట : యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి బొర్రా గోపిమూర్తి ఉభయ గోదావరి జిల్లాలలో పర్యటిస్తున్నారు. శుక్రవారం కొత్తపేట ఉపాధ్యాయులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ 26 సంవత్సరాలుగా అన్ని ఉపాధ్యాయ ఉద్యమాలలోనూ ప్రత్యక్షంగా పాల్గొన్నానని అన్నారు. శాసన మండలిలో ఉపాధ్యాయ గొంతును వినిపించడానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు వై.మురళి, వై.బాలాజి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు టి.విజయకృష్ణ, మండల శాఖ ప్రధాన కార్యదర్శి జి.రాంకుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కాజా మొహిద్దీన్, గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరావు, ఉపాధ్యా యులు బి.నారాయణ రావు, కాశీ, రామకృష్ణ, బి.ప్రసాద్, జి.ప్రసాద్, సి.హెచ్.మూర్తి, డిఎస్ఎన్.మూర్తి, టి.శివకుమార్, కెవి.రమణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్‌సి అభ్యర్థి బొర్రా గోపిమూర్తి

మద్యం షాపులకు 438 దరఖాస్తులు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రయివేటు మద్యం షాపులకు చివరి రోజైన శుక్రవారం రాత్రి 7 గంటలకు 438 దరఖాస్తులు వచ్చినట్లు ముమ్మిడివరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ సిఐ ఎల్.చిరంజీవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముమ్మిడివరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలో ముమ్మిడివరం, కాట్రేనికొన మరియు ఐ.పోలవరం మండలాల పరిధిలో మొత్తం 13 మద్యం షాపులకు గాను ఐ.పోలవరం మండలంలోని 3 షాపులకు 113 దరఖాస్తులు, కాట్రేనికొన మండలంలోని 6 షాపులకు గాను 170 దరఖాస్తులు ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని 3 షాపులకుగాను 105 దరఖాస్తులు అలాగే గ్రామీణ ప్రాంతానికి సంబంధించి 50 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు.

ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు : మంత్రి సుభాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్ర ప్రజలకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దసరా పండుగ ప్రజలందరిలోనూ ఆనందోత్సహాలను నింపుతుందన్నారు. అంతిమంగా చెడుపై మంచి విజయం సాధిస్తుందని ఈ పండుగ సందేశం అని మంత్రి సుభాష్ తెలిపారు. దుర్గా దేవి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.


మంత్రి వాసంశెట్టి సుభాష్

నిత్యావసరాల ధరలకు రెక్కలు

- పెరిగిన నూనెలు, పప్పుదినుసులు, కూరగాయల ధరలు
- ఇబ్బందులు పడుతున్న సామాన్యులు


కిరాణ దుకాణం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మునుపు ఎన్నడూ లేని విధంగా ధరలు రోజురోజుకీ పెరుగుతూ సామాన్యుని నడ్డి విరుస్తున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలతో పాటు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయి.


కిలోకు పదిశాతం పెరుగుదల

వంట నూనెలు అన్ని కిలో కు కనీసం రూ.20 నుంచి రూ.25 వరకు పెరిగాయి. పప్పుల ధరలు మరో పది శాతం పెరిగాయి. వెల్లుల్లి ధరలు అమాంతం పెరిగి కిలో రూ. 400 వరకు విక్రయిస్తున్నారు. ఇక ఎండుమిర్చి, చింతపండు, జీలకర్ర వంటి దినుసులన్నీ భారీగా పెరిగాయి. మొన్నటి వరకు కిలో రూ.40 ఉన్న బెండకాయలు, వంకాయలు , నేడు రూ.80 వరకూ విక్రయిస్తున్నారు. అదేవిధంగా పచ్చిమిర్చి ఘటెక్కి రూ.20 నుండి కిలో రూ.100కు చేరుకుంది. వీటితోపాటు టమోటాలు కిలో రూ.80 నుండి రూ.100 మధ్య పలుకుతున్నాయి. అదేవిధంగా కందిపప్పు కిలో రూ.80 నుంచి రూ.160 కి చేరుకుంది. మిగతా మినపప్పు, పెసరపప్పు, శనగపప్పు అదే దారిలో కొనసాగుతున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న కూరగాయల ధరలు పప్పుల ధరలతో సామాన్యాలు అల్లాడిపోతున్నారు. మరోవైపు కోడిగుడ్లు, చికెన్ ధరలు భారీగా పెరిగాయి. రూ.5 ఉన్న కోడిగుడ్డు రూ.6 నుంచి రూ.7 వరకు విక్రయిస్తుండగా, చికెన్ కిలో రూ.200 నుంచి రూ.300 మధ్య ఊగిసలాడుతోంది. వ్యాపారస్తులు కూడా పెరుగుతున్న ధరలకు ఆందోళన చెందుతున్నారు. హోటల్ యజమానులు అయితే పెరుగుతున్న ధరలతో వ్యాపారం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

వర్షాలు, వరదలతో దెబ్బతిన్న కూరగాయల వల్ల రోజు రోజుకీ ధరలు పెరుగుతున్నాయని సామాన్యులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఏది ఏమైనా ధరలు అదుపు నకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే సామాన్యుల బతకడం మరింత కష్టమవుతుందని పల్లె ప్రజలు చెబుతున్నారు. ధరల అదుపునకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు నియంత్రణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం చౌక ధరల దుకాణాల్లో, నిత్యావసర వస్తువులు పప్పులు సబ్సిడీ ధరలకు విక్రయిస్తే బయట మార్కెట్లో ధరలు అదుపులోకి వస్తాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎన్నో ఆశలతో వచ్చిన కూటమి ప్రభుత్వం రోజురోజుకు ధరలు పెంచడంతో సామాన్యుడి జేబుకి చిల్లు పడుతోందని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్లోకి వెళ్లి ఏం కొనాలన్న పెరుగుతున్న ధరలతో దిక్కులు చూస్తున్నారు. కొత్త ప్రభుత్వమా .. మజాకా అంటూ పలువురు విమర్శిస్తున్నారు.

కార్టూ'నిజం'



సిపిఎం కాట్రేనికోన మండల కార్యదర్శిగా రాంబాబు

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల సిపిఎం కార్యదర్శిగా రెండోసారి విత్తనాల రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని శాఖ గైడెన్స్ బాధ్యులు, పార్టీ సభ్యులు జి.దుర్గాప్రసాద్ తెలిపారు. శుక్రవారం గెద్దనపల్లిలో సిపిఎం మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన మూడేళ్లు మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల నివేదిక, రాబోయే రోజుల్లో చేపట్టవలసిన కార్యక్రమాల నివేదికపై చర్చించారు. అనంతరం మండల కార్యదర్శి ఎన్నిక నిర్వహించగా ఏకగ్రీవంగా రెండోసారి రాంబాబును సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శాఖ సభ్యులంతా కృషి చేయాలి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో విప్పర్తి మోహన్‌రావు, సత్యనారాయణ, బొంతు పార్వతి, జె శ్రీనివాసరావులు పాల్గొన్నారు.


విత్తనాల రాంబాబు

ప్రయివేటు ఆసుపత్రుల్లో దోపిడీ

- ల్యాబ్‌లు, ఎక్స్‌రే, స్కానింగ్ సెంటర్ల ఇష్టారాజ్యం
- రెఫరల్ డాక్టర్లకు కమీషన్లు
- అర్హత లేకున్నా పరీక్షలు
- లబోదిబోమంటున్న రోగులు

ప్రజాశక్తి-రాజోలు

తాటిపాక కు చెందిన ఓ వ్యక్తికి జ్వరం రావటంతో ఓ ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లాడు. వైద్యుడు రోగి లక్షణాలు తెలుసుకోకుండానే ప్యాకేజీ పరీక్షలు చేయించుకోవాలని చీటీ రాసి పంపారు. అందులో డెంగీ, మలేరియా, టైఫాయిడ్, ప్లేట్‌లేట్, మధుమేహం ఇలా అన్ని రకాల పరీక్షలు ఉన్నాయి. అన్నింటికీ కలిపి రూ.2200 వసూలు చేశారు. తీరా చూస్తే సాధారణ జ్వరం అని మందులిచ్చి పంపేశారు. ఇలా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన పట్టణాలు, నగరాల్లో జరుగుతోంది. జిల్లాలో ల్యాబ్‌లు, ఎక్స్‌రే, స్కానింగ్ సెంటర్లలో నిబంధనలు పాటింపు నీళ్లపై రాతలే.! ఆయా సెంటర్లలో కనీసం ధరల పట్టికలు కూడా ఉండవు. చిన్న ఆరోగ్య సమస్య తలెత్తిన వైద్యులను సంప్రదించడం...వెనువెంటనే రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు చేయించడం తప్పనిసరిగా మారుతోంది. దీనిని ఆసరాగా చేసుకొని జిల్లా వ్యాప్తంగా ల్యాబ్‌లు ఇబ్బడిముబ్బడిగా వెలుస్తు న్నాయి. జిల్లాలో సుమారు చిన్నా, పెద్ద ప్రయివేటు ఆసుపత్రులు వందల సంఖ్యలో ఉన్నాయి. కొన్ని ఆసుపత్రులకు అనుబంధంగా ల్యాబ్‌లు నిర్వహిస్తుండగా, మరికొన్ని సొంతంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 200కు పైగా ల్యాబ్‌లున్నట్లు అంచనాలున్నాయి. సీటీ స్కానింగ్‌ల పేరిట భారీ మొత్తంలో డబ్బులు గుంజుతున్నారు. స్కానింగ్ రెఫర్ చేసిన డాక్టర్లకు స్కానింగ్ సొమ్ములోనూ కమీషన్లు ఇస్తున్నారు. అవసరం లేకున్నా స్కానింగ్‌లు చేస్తున్నారు. ఆర్ఎంపీల మాటలతో నర్సింగ్ హోమ్‌లకు వస్తున్న జ్వరపీడితులకు అవసరం లేని పరీక్షలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పరీక్షల పేరిట వసూలు చేసిన సొమ్ములో ఆర్ఎంపీలకు కమీషన్లు ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అధిక శాతం ల్యాబ్‌లలో వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన నియమావళిని పాటించిన దాఖలాలు ఉండడం లేదు. అధికారులు తనిఖీలు చేస్తున్నప్పటికీ ల్యాబ్‌ల నిర్వాహకుల అక్ర మాలు ఆగడం లేదు. దీంతో ప్రతీ నిత్యం రోగులు రూ. వేలల్లో ఫీజులు చెల్లిస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.

ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటాం

జిల్లాలో అనుమతి లేకుండా మెడికల్ ల్యాబ్‌లు నిర్వహిస్తుండడం, అధిక ఫీజులు వసూలు చేస్తుండడంపై ఎటువంటి ఫిర్యాదులు అందడం లేదు. విచ్చలవిడిగా మెడికల్ ల్యాబ్‌లు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెడికల్ ల్యాబ్ నిర్వహణలో అక్రమాలపై దష్టి సారిస్తాము. నిబంధనలు పాటించని మెడికల్ ల్యాబ్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం.

-డాక్టర్ దుర్గారావు దొర, డిఎంహెచ్ఒ, అంబేద్కర్ కోనసీమ జిల్లా



- ప్రయివేటు ఆసుపత్రులు: 146
- అనుమతులు లేని (రెన్యూవల్) కాని ప్రయివేటు ఆసుపత్రులు- 60
- అనుమతులున్న ప్రయివేటు ల్యాబులు: 67
- అనధికారిక ల్యాబ్‌లు: దాదాపు 100
- ఆర్ఎంపీల సంఖ్య సుమారు 1400

అనుమతితో కొన్ని.. లేకుండా మరికొన్ని..

జిల్లా క్రేందమైన అమలాపురం మరియు రావులపాలెం, మలికిపురం, రాజోలు, తాటిపాక, రామచంద్రపురం, మండపేట లాంటి ప్రధాన పట్టణాలతో పాటు ఇతర ప్రాంతాల్లో సైతం సుమారు రెండు వందలకు పైగా ప్రయివేట ఆసుపత్రులు, ల్యాబ్‌లు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా రిజిస్ట్రేషన్ లేకుండానే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వ హిస్తున్న ఆసుపత్రుల సంఖ్య ఎక్కువగానే ఉంటుందన్న ఆరోపణలున్నాయి. అనుమతి పొందిన ఆసుపత్రులకు అనుబంధంగా కొన్ని ల్యాబ్‌లు ఏర్పాటు చేసుకున్నారు. మరికొన్నింటిని ఆసుపత్రులకు సంబంధం లేకుండా స్వతంత్రంగా కొందరు వ్యక్తులు ఏర్పాటు చేసుకొని యథేచ్ఛగా దందా నిర్వహిస్తున్నారు.

అమలు కాని నియమావళి..!

జిల్లాలో చాలా ల్యాబ్‌లలో ప్రభుత్వ నిబంధనలు అమలు కావడం లేదన్న ఆరోపణలున్నాయి. ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలంటే నిబంధనల ప్రకారం నిర్ణీత అర్హతలు గల వైద్యులు తప్పనిసరిగా ఉండాలి. ప్రతీ ల్యాబ్ వైద్యుని పర్య వేక్షణలో నిర్వహించాలి. చిన్నపాటి ల్యాబ్ ఏర్పాటు చేయాలన్నా కనీసం ఎంబిబిస్ అర్హత గల వైద్యుడి పర్యవేక్షణ ఉండాలి. పెద్ద పెద్ద స్థాయిలో ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలంటే ఫాథాలోజిస్టు, రేడియాల జిస్టు, మైక్రోబయోలాజిస్టు తదితర అర్హత గల వైద్యుడు ఉండాలి. వీరికి సహాయకులుగా ల్యాబ్ టెక్నీషియన్లు వ్యవహరించే వీలుంది. ల్యాబ్ నిర్వహణకు డిప్లొమా, డిగ్రీ కోర్సు పూర్తి చేసిన వ్యక్తులు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. కాగా జిల్లాలో చాలా చోట్ల ప్రయివేటు ఆసుపత్రులకు అను బంధంగా పలు ల్యాబ్‌లు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత ఆసుపత్రి వైద్యుడి పేరిట ఇతర వ్యక్తులే నడుపుతున్నారు. పలు వురు వ్యక్తులు ఆసుపత్రులకు అనుబందంగా లేకుండా ల్యాబ్‌లు పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకంగానే నిర్వహిస్తున్నారు.

చోద్యం చూస్తున్న అధికారులు

జిల్లాలో పలు ప్రాంతాల్లో నిబంధనలు పట్టించుకోకుండా ఎక్కడ పడితే అక్కడా ఇరుకుగదుల్లో ల్యాబ్‌లు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పరీక్ష ఫీజులు తెలియజేసే బోర్డులు కూడా ప్రదర్శించడం లేదు. ల్యాబ్‌ల్లో బోర్డులను ప్రదర్శించడం లేదు. ఒకవేళ ప్రదర్శించినప్పటికీ బోర్డుపై ఒక డాక్టర్ పేరుంటే పరీక్షలు మాత్రం ఇతర అర్హతలు లేని వ్యక్తులు చేస్తున్నారు. కొన్ని ల్యాబ్‌లలో బోర్డులపై అసలు ఏ డాక్టర్ పరీక్ష సేవలు అందిస్తారో కూడా వివరాలు ఉండడం లేదంటే అతిశయోక్తి కాదు. రోగులకు ఇస్తున్న వివిధ ల్యాబ్ టెస్ట్‌లకు సంబంధించి సరియైన బిల్లులు ఇవ్వడం లేదు.

మెడికల్ ల్యాబ్‌ల దందా..

జిల్లాలో సుమారు 200 వరకు ల్యాబ్‌లు ఉన్నాయి. వీటిలో చాలా ల్యాబ్‌లకు అసలు అనుమతులే లేవని అధికారులే వెల్లడిస్తుండడం గమనార్హం. అర్హతలేని వారు అనధికారికంగా ల్యాబ్‌లు నిర్వహి స్తూ అందిన కాడికి దోచుకు టున్నారు. రాజోలు, అమలాపురం నియోజకవర్గాల్లో అనధికారిక మెడికల్ ల్యాబ్‌లు, డయోగ్నస్టిక్ సెం టర్లలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. అవసరం ఉన్నా లేకు న్నా టెస్ట్‌లను వైద్యులు సూచించడంతో అందినంతా దండుకుంటున్నా యి. ఇదేంటని ప్రశ్నిస్తే పరీక్షలు చేయించుకుంటే మీకే మంచిదని వైద్యు లు ఉచిత సలహాలు ఇస్తున్నట్లు బాధితులు అంటున్నారు. ప్రభుత్వం ఎన్ని నిబంధ నలు విధించినా వీరి దోపిడి సాగుతూనే ఉంది.వైద్యులకు కమీషన్లు ముట్ట జెప్పుతూ అక్రమంగా దందా నిర్వహిస్తున్నారనే విమర్శ వ్యక్తం అవుతోంది.

నిబంధనలు పాటించకుంటే చర్యలు..

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కానింగ్, డయాగ్నోస్టిక్ ల్యాబ్, ఎక్స్‌రే సెంటర్లపై చర్యలు తీసుకుంటాం. అన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ దవాఖానలు, ల్యాబ్‌లను త్వరలోనే తనిఖీలు చేస్తాం. ప్రతి ల్యాబ్‌లో పరీక్షల వివరాలు, వాటికి అయ్యే ఖర్చుల వివరాల బోర్డులు పెట్టేలా చూస్తాం. అర్హులైన వారితో పరీక్షలు చేయించాలి. లేకుంటే వారిపై చర్యలు తీసుకుంటాం. ఇటీవల తనిఖీల్లో నోటీసులు కూడా ఇచ్చాం. అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు తప్పవు.

- కె.వెంకట భూపేష్, అసిస్టెంట్ డైరెక్టర్, జిల్లా ఔషధ నియంత్రణ శాఖ

ముంపు నీటితో ప్రజల అవస్థలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని వాడపల్లి గ్రామం కొద్దిపాటి వర్షానికి ముంపు గురవుతోంది. డ్రెయిన్ వ్యవస్థ సక్రమంగా ఉన్నప్పటికీ మురుగునీరు ముందుకు వెళ్లే డ్రెయిన్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికి గ్రామంలోని పల్లపు ప్రాంతాలు జలమయవుతున్నాయి. వాడపల్లి, లొల్ల గ్రామాలు కలిసి ఉండటంతో పాటు డ్రెయిన్‌లో మురుగనీరు పంట బోదే ద్వారా ముక్తేశ్వరం కాలువ లోకి లొల్లమీదుగా పంట పొలాల మీదుగా వచ్చి కలుస్తోంది. ఈ పంట బోదే ముక్తేశ్వరం కాలువ వరకు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు ముందుకు వెళ్లే పరిస్థితి లేక కొద్దిపాటి వర్షానికి రోడ్లన్నీ జలమయమై డ్రెయిన్‌లు పొంగి మురికినీరు రోడ్లపైకి ఏకబాగుతోంది. వాడపల్లిలో డ్రెయిణ్ వ్యవస్థకు మురుగు నీరు ముందుకు వెళ్లే అవుట్ లెట్ లేకపోవడంతో ఈ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ పాలకులు, ప్రజాప్రతినిధులు కలగజేసుకుని ముంపు నీరు ముందుకు వెళ్లేలా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని వాడపల్లి గ్రామస్తులు కోరుకుంటున్నారు.


కొద్దిపాటి వర్షానికి జలమయం అయిన వాడపల్లి గ్రామంలో కనకదుర్గమ్మ గుడి సెంటర్

నేరాలు ఘోరాలు



ప్రమాద స్థలంలో నుజ్జయిన ఆటో

ఆటోను ఢీకొన్న కారు

ఐదుగురికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి-గండేపల్లి

మురారి గ్రామ శివారున జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ఢీకొనడంతో ఆటో బోల్తా పడి ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. భీమవరం గ్రామానికి చెందిన మద్ది వీరబాబు భార్య మావుళ్ళ, మరదలు దల్లి సత్యవతి, ఆమె కూతురు నిహారిక, వరలక్ష్మి, అన్నవరం సత్యనారాయణమూర్తి దేవస్థానానికి వెళ్లి తిరిగి వస్తున్నారు. మురారి గ్రామ శివారున వెనక నుంచి మండపేటకు చెందిన కారు ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో మద్ది వీరబాబుకు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉంది. మిగతా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న హైవే సిబ్బంది సంఘటనా స్థలానికి తరలించారు. ఈ ప్రమాదంలో సుమారు కిలోమీటర్ మేరకు ట్రాఫిక్ స్తంభించడంతో స్థానిక ఎఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది వచ్చి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. దీనిపై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ నాగు తెలిపారు.

30 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి-కొత్తపేట

మండల పరిధిలోని వాడపాలెం లంక గ్రామాల్లో నాటు సారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా కాస్తున్నారని అందిన సమాచారం మేరకు సిబ్బందితో ఎస్ఐ జి.సురేంద్ర సంఘట స్థలానికి చేరుకుని వాడపాలెం పెద్దపేట గ్రామానికి చెందిన ఊరం సురేంద్ర, ఊరం రాంబాబులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 30 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు. నిందితులను కోర్టుకు హాజరుపరచగా 15 రోజులు విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

15న 'కపిలేశ్వరపురం' మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 15 న నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కె.రత్నకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉదయం 10:30 గంటలకు ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. సమావేశంలో పలు అభివద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తారన్నారు..ఈ సమావేశానికి జెడ్పిటిసి సభ్యులు,గ్రామల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, డివిజినల్, మండల స్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.



విఘ్నేశ్వరుని ఆలయం లో ఏపి సివిల్ సప్లయిస్ స్టేట్ డైరెక్టర్ మోకా ఆనంద్ సాగర్ పూజలు

విఘ్నేశ్వరుని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వరుని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయిస్ స్టేట్ డైరెక్టర్ మోకా ఆనంద్ సాగర్ అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనము అందజేసి శేష వస్త్రముతో సత్కరించి, శ్రీ స్వామివారి చిత్ర పఠమును అందజేశారు . అలాగే ఆడిట్ డిపార్ట్ మెంట్(రీజనల్ డిప్యూటీ డైరెక్టర్) బి.చిన్నప రెడ్డి, ఏలూరు రేంజ్ కుటుంబ సమేతంగా విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి, ప్రత్యేక పూజ నిర్వహించినారు. వీరికి ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనము అందజేసి, శేష వస్త్రముతో సత్కరించి, తీర్థ ప్రసాదములు స్వామివారి చిత్ర పఠమును అందజేసినారు. వీరి వెంట ఆడిట్ అధికారులు ఆలయం సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ఆర్‌పిఐ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్‌పిఐ) 68వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణలో ఆర్ పిఐ నాయకుడు చికురుమిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన వేడుకల్లో నియోజక వర్గ కన్వీనర్ పంతగడి నరసింహమూర్తి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఎం.రుషి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాల పరిస్థితుల్లో దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజల హక్కులను, దేశ సమగ్రతను పరి రక్షించుకోవాలంటే ఆర్‌పిఐను గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయడానికి పౌరులంతా సమిష్టిగా పనిచేసి బలమైన పునాదులు నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెనుమాల సుధీర్,మట్టా వెంకట్రావ్, చికురుమిల్లి చిరంజీవి, రామకృష్ణ, వెంకటరమణ, జ్ఞాన ప్రకాష్, అబ్బులు, సాహసి బాలయోగి, పృథ్వీ రాజ్, తరపట్ల వెంకటేశ్వర రావు, సురేష్, నరసింహ మూర్తి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

దసరాలో చెడీ తాలింఖానా ఫేమస్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

.'దసరా వచ్చిందయ్యా..సరదా తెచ్చిందయ్యాదశమి వచ్చిందయ్యా...దశనే మార్చిందయ్యాజయ హో దుర్గాభవానీ...హారువెయ్యరో పువ్వుల హారాన్ని ...హారుఓఓఓ రాతిరిలో సూర్యుడినే చూడాలాజాతరలో స్వాగతమే పాడాలా..' అంటూ సాగే ఈ పాట బాలకృష్ణ నటించిన లారీ డ్రైవర్ సినిమాలోనిది. దసరా ప్రాముఖ్యతను తెలియజేస్తూ సాగిన ఈ పాట ఆద్యంతం పండుగ ప్రాశ్యత్తాన్ని తెలియజేస్తుంది. ఏ పండుగ సందర్భంలో ఆ పండుగకు సంబంధించిన పాటలను పాటుకోవటం పల్లెసీమల్లో ప్రతిచోటా తారసపడేదే..మిగతా పండుగల సంగతి ఎలా ఉన్నా...దసరా పండుగంటే ఓ ఉత్సాహం..మరోరకమైన సరదా...అదే దసరా...మిగతా పండుగల సంగతి అటుంచితే దసరా పండుగలో దర్శనమిచ్చే కళారూపాలు ఆద్యంతం ఆకట్టుకుంటూ ఉంటాయి. 'అయ్యవారికి చాలు ఐదు వలహాలు...పిల్లలకు చాలు పప్పుబెల్లాలు' అంటూ సాగే పిల్లల సరదాలు దసరా వేడుకల్లో ముచ్చటగొల్పుతాయి.

ఏటేటా దసరా ఉత్సవాల్లో సరికొత్తగా సాగుతుండటం, పండుగ చేసుకోవటం తెలుగువారికి తెలిసిందే.. రాష్ట్రంలో విజయవాడ, నూజివీడు, విజయనగరం, అమలాపురం, పొద్దుటూరు, మైదుకూరు తదితర ప్రాంతాల్లో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. వీర విద్యలకు కేరాఫ్ అమలాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా కేంద్రమైన అమలాపురంలోని దసరా ఉత్సవాలకు కూడా దశాబ్ధాల చరిత్ర ఉంది. నేటికీ సినిమాల్లో యుద్ధ క్రీడలు, వీర విద్యలను ప్రదర్శించే పాత్రల్లో ఇక్కడి యువకులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. టాలీవుడ్‌లోని పలు సినిమాల్లో ఇలాంటి విద్యలను ప్రదర్శించిన పాత్రల్లో ఇక్కడి యువకులు నటిస్తూ ఔరా అనిపించుకుంటున్నారు. మైసూర్, కోల్‌కొత, ముంబై తదితర ప్రాంతాల్లో జరిగే మాదిరిగా ఇక్కడ ఉత్సవాలు జరుగుతాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. విజయదశమి పర్వదినాన నిర్వహించే తాలింఖానా, వాహన ఊరేగింపుకు ప్రత్యేక స్థానం ఉంది. ప్రాచీన కళలు నానాటికీ దిగజారిపోతున్నా నేటికీ వన్నె తరగతి రీతిలో ఈ తాలింఖానాకు ఏటేటా ప్రాధాన్యత పెరుగుతోంది. ఈ ఉత్సవాల్లో జరిగే చెడీ తాలింఖానాలో వయస్సు బేధం లేకుండా 10 నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకూ ఉత్సాహంగా పాల్గని తమ విద్యను ప్రదర్శిస్తుంటారు. రాచరిక కాలపు యుద్ధాన్ని తలపించేలా ఈ సాహసోపేత విన్యాసాలను తిలకించేందుకు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోలతోపాటుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి తెలంగాణా నుంచి పెద్దఎత్తున ప్రజానీకం వస్తుంటారు. దసరా రోజున అమలాపురం వీధుల్లో జరిగే చెడీ తాలింఖానా ప్రదర్శనల సందడి ఎంతో కోలాహలంగా ఉంటుంది. ముఖ్యంగా కళ్ళకు గంతలు కట్టుకుని ఓ వ్యక్తి కత్తి చేతబట్టి మనిషి శరీరం, కంఠం, నుదురు, పొత్తికడుపుపై కొబ్బరికాయలు, కాయగూరలు పెట్టి నరకడం వంటి విన్యాసాలు గగుర్పాటుకు గురిచేస్తాయి. వీటి గురించి చెప్పటం కంటే చూడటం ఎంతో మంచి అనుభూతిని కల్గిస్తుంది. అగ్గి బరాటాలు, కర్ర సాములు, పట్టా కత్తులతో వేగంగా, ఒడుపుగా కదులుతూ యువకులు చేసే విన్యాసాలు చూపరులకు సైతం ఉత్కంఠతను కలుగ జేస్తాయి. చెడీ తాలింఖానా ఉత్సవాలకు సుమారు 200 ఏళ్ల చరిత్ర కలిగివుంది. ఈ ఉత్సవాలకు అప్పటి బ్రిటీష్ వారు సైతం అనుమతి ఇచ్చినట్లుగా ఎ్ ్రా రీ్ ్వ క ్ ు ల ు చెబుతున్నారు. నేటికీ ఈ ఉత్స వాలకు





సంబంధించిన ఫొటోలు బ్రిటీషు వారి దగ్గర ఉన్న ట్లుగా పేర్కొంటున్నారు. మొదటిసారిగా తాలింఖానా ప్రదర్శన అమలాపురంలోని కొంకాపల్లి వీధిలో 1835లో ప్రారంభమైంది. అనంతరం తిలక్ స్ఫూర్తితో స్వాతంత్ర్య సమరయోధుడు అబ్బిరెడ్డి రామదాసు 1856లో ఈ విద్యకు అంకురార్పణచేశారు. విజయదశమి ఉత్సవాల్లో భాగంగా 1856లో మహిపాలవీధిలో ఈ ప్రదర్శనలను ప్రారంభించారు. అప్పటి నుంచి నేటి వరకూ చెడీ తాలింఖానా ప్రదర్శనలు కొనసాగుతూనే ఉన్నాయి. శక్తి వేషధారణలు...కోయడ్యాన్స్‌లుదసరా రోజున కొంకాపల్లి ఏనుగు అంబారీ, లక్కహంస, రవణం వీధి మహిషాసుర మర్దని, గుండువీధి శేషశయన, నల్లా వీధి శ్రీ విజయ దుర్గమ్మ వాహనం ఇలా దాదాపు 21 వాహనాలు ప్రధాన వీధుల్లో ఊరేగుతూ ముమ్మిడివరం గేటు వద్దకు చేరుకుంటాయి. ఈ వాహన ఊరేగింపు సమయంలో ఉండే సందడి చూడటానికి రెండు కనులు సరిపోవటంటే ఆశ్చర్యం కలుగకమానదు. వాహనాలను బాజాభజంత్రీలు, డప్పు వాయిద్యాలు, శక్తి వేషధారణలు, కోయడ్యాన్సులు, బుట్టబమ్మలు, మ్యూజికల్, తీన్‌మాన్ బ్యాండ్‌లు, విద్యుద్దీపాలతో ఊరేగిస్తారు.

నేటి సినీ దర్శకులను కూడా ఇవిబాగా ఆకర్షిస్తున్నాయి. టాలీవుడ్ టాప్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ఈ చెడీ తాలింఖానా గురించి తెలుసుకుని రామ్‌చరణ్ హీరోగా నటించిన 'మగధీర' సినిమాలో వారి యుద్ధ క్రీడలను వినియోగించుకున్నారు. రుద్రమదేవి, బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటి సినిమాల్లో కూడా కొందరు యువకులు నటించినట్లుగా చెబుతున్నారు.

ప్రదర్శనకు సన్నద్ధం



స్థానిక మహిపాల వీధిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో అబ్బిరెడ్డి రామదాసు చెడి తాలింఖానా సన్నాహక ప్రదర్శనలు పూర్తిచేశాం. యువతీ యువకులు పెద్దఎత్తున పాల్గన్నారు. కర్రసాము, మెనుబాణం, బంతుల కర్రలు, బంతుల తాళ్ళు, లేడికొమ్ములు, మార్వాడీ కొమ్ములతో విన్యాసాలు ప్రదర్శించారు. నేను కళ్లకు గంతలు కట్టుకుని విద్యలను ప్రదర్శించారు. మా ముత్తాత గారైన అబ్బిరెడ్డి రామదాసు 1856లో ఆదిగురువుగా ఈ విద్యకు శ్రీకారం చుట్టారు. రెండోతరంలో మా తాతగారైన అబ్బిరెడ్డి నరసింహారావు తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా ప్రోత్సహిస్తూ ఉత్సవాలను దిగ్విజయంగా ముందుకు సాగించారు. మూడోతరానికి చెందిన అబ్బిరెడ్డి రామదాసు వారసత్వంగా నేర్పించారు. ఐదున్నర దశాబ్దాలుగా వీరవిద్యకు గుర్తింపు తెచ్చారు. ప్రస్తుతం నాల్గో తరానికి చెందిన నేను అమెరికాలో ఉంటున్నా. ఏటేటా దసరాకు వచ్చి వీరవిద్యను ప్రదర్శించి ఉత్సవాలను దిగ్విజయంగా కొనసాగిస్తున్నాం. 169వ వార్షికోత్సవాలు శనివారం ప్రదర్శింపబడతాయి.

-అబ్బిరెడ్డి మల్లేష్, అబ్బిరెడ్డి రామదాసు చెడీ తాలింఖానా గురువు, అమలాపురం

మంత్రి ప్రతిపాదనతో నష్టపోతాం

అమలాపురం కిరాణా అసోసియేషన్ కార్యవర్గం

ప్రజాశక్తి - అమలాపురంసిటీ

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆయిల్ ధరలు తగ్గించాలనే ప్రతిపాదన వల్ల తాము నష్టపోతామంటున్న అమలాపురం కిరాణా అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు అన్నారు. శుక్రవారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాల శాఖ సూచనలకు అనుగునంగా ఆయిల్ రేట్లు తగ్గిస్తే ఆయిల్ ప్యాకెట్‌కు రూ.10 నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం తమను దృష్టిలో పెట్టుకొని పౌరసరఫరాలశాఖ కిరాణా సంఘం ను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అమలాపురం కిరాణా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.



సమావేశమైన కిరాణా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

బాస్కెట్‌బాల్ అసోసియేషన్‌పై ఆరోపణలు అవాస్తవం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఇటీవల రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్‌పై వచ్చిన ఆరోపణలు అవాస్తమని, కొందరు కావాలని ఇటువంటివి చేస్తున్నారని రాష్ట్ర అధ్యక్షులు టి.చెంగల్రాయనాయుడు ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. 2014 నుంచి రిజిస్టర్ అసోసియేషన్‌గా సాప్ గుర్తింపు కలిగి ఉందన్నారు. అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్, యువకుల, బాలికల టోర్నమెంట్లు నిర్వహిస్తూ జాతీయ స్థాయి బాస్కెట్ బాల్‌కు ఎంపిక అవుతున్నారని అన్నారు. తను వద్ద ఆడిన పలువురు విద్యార్థులు క్రీడల కోటలో పలు ఉద్యోగాలు సంపాదించుకున్నారని తెలిపారు. బాస్కెట్‌బాల్ సోసియేషన్ నిర్వీర్య పరిచేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, బర్త్ సర్టిఫికెట్ లో తేడాలు ఉంటే విద్యార్థులు వాళ్ళ తలిదండ్రులు బాధ్యత వహిస్తారని దీనికి అసోసియేషన్ ఏ విధమైన సంబంధం లేదన్నారు.అదేవిధంగా 2022లో ఏర్పడిన సంఘం చేసిన ఆరోపణలు అవాస్తవాలన్నారు. 2014 నుండి అసోసియేషన్ కు ఇప్పటి వరకు ఒకసారి మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని, తమ సొంత ఖర్చులతో టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామని వారు తెలియ చేశారు. ఆరోపణలు చేస్తున్న వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం కూడా లేదని రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జివిస్సి బోసు, జి.భూషణ రావు, ఇసి సభ్యులు జి.శ్రీనివాసరావు, కె.మురళీ మోహన్, జి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

48 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర ప్రాథ మిక ఆరోగ్య కేం ద్రం ఆవరణలోని బలుసు సుబ్బా రావు మెమోరియల్ ట్రస్ట్ నూతన భవనంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిం చారు .ఈ శిబిరంలో ఆప్తాలమిక్ వైద్య నిపుణులు ఎస్.సత్యనారాయణ 48 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 18 మందికి కళ్ళద్దాలు అవసరమని, నలుగురికి కాటరాక్ట్ ఆపరేషన్లు అవసరాన్ని గుర్తించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పివిఎస్‌డి.రత్నకుమారి, ఎమ్‌పిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, ఎఎన్ఎమ్ పాల్గొన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకం జాప్యంపై విచారణ

ప్రజాశక్తి - కాట్రేనికోన

ప్రజా సమస్యల పరిష్కార వేదిక పుణ్యమా అంటూ ఏళ్ళనాటి భూ సమస్య విచారణకు నోచుకుంది. జిల్లా 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో గత సోమవారం పట్టాదారు పాసుపుస్తకం మంజూరు జాప్యంపై కందికుప్ప శివారు బొజ్జ వారి పేటకు చెందిన బొజా విజయ ఫిర్యాదుపై కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో కాట్రేనికోన తహశీల్దార్ సురేష్ కుమార్ స్పందించి బాధితురాలను కార్యాలయానికి పిలిపించి విచారణ చేశారు. తను రెండు ఎకరాల భూమికి పట్టాదారు పాసుపుస్తకం రాకుండా కొందరు అడ్డుకుంటూ తనకు అన్యాయం చేస్తున్నారని విజయ వాపోయారు. అధికార, ధన బలం వల్ల తాను నిస్సహాయరాలుగా మిగిలిపోయి దయనీయ జీవితం గడుపుతున్నానని ఆమె తెలిపింది. ఇకనైనా పాసుబుక్కు ఇప్పించి న్యాయం చేయాలని ఆమె తహశీల్దార్‌కు విన్నవించింది. కొత్తగా వచ్చిన డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ, విఆర్ఓలను పిలిచి వెంటనే నోటీసులు జారీ చేసి డాక్యుమెంటు కలిగి ఉండి స్వాధీనంలో ఉన్న ఫిర్యాదుదారు విజయకు పాస్ బుక్ జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని తహశీల్దార్ సూచించారు. రెండు నెలలులోగా పాసుబుక్ మంజూరు చేస్తామని తహశీల్దార్ బాధితురాలైన విజయకు హామీ ఇచ్చారు. ఇన్నాళ్లకు తన పట్టాదారు పాసు బుక్కు సమస్యపై విచారణ చేసి పరిష్కరించే అధికారులు మండల రెవెన్యూ కార్యాలయానికి రావడం పట్ల బాధితురాలు సంతప్తి వ్యక్తం చేసింది.

విద్యారంగ సమస్యలపై కలెక్టరేట్ ముట్టడికి పిలుపు

ఎఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు సురేష్

ప్రజాశక్తి - ఆలమూరు

విద్యారంగ సమస్యలపై ఈ నెల 14న సోమవారం అమలాపురం కలెక్టరేట్‌ను వందలాది మంది విద్యార్థులతో ముట్టడిస్తామని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్)కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షుడు గట్టి సురేష్, జిల్లా నాయకులు అన్నారు. మండల కేంద్రం శివారు కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థలో ఉందని విద్యార్థులకు ప్రాణహాని ఉందని మొర పెట్టుకుంటున్న వినని ప్రభుత్వ అధికారుల తీరుపై అఖిల భారత విద్యార్థి సమాఖ్య కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షుడు గట్టి సురేష్, జిల్లా నాయకులు వెంకట్, వినయ్, భాను కార్తిక్, వినయ్ మణికంఠ , కళాశాలని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు, కళాశాల యాజమాన్యం బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎఐఎస్ఎఫ్ వరుస పోరాటాలు ఫలితంగా కళాశాల స్థలం ఆక్రమణకు గురికాకుండా ప్రహరీ చుట్టూ సర్వే చేయించిందన్నారు. కానీ కొన్నేళ్ల క్రితం నిర్మించిన ఆక్రమణ కట్టడాలు పరిస్థితి ఏంటి, ఎప్పుడు వాటిని తొలంగించి కళాశాలకి అప్పజెప్పుతారని తెలిపాలని అధికారులను కోరారు. ప్రహరీ నిర్మిస్తే తప్ప ఆక్రమణలకు గురి కాకుండా ఉండదన్నారు. ఎక్కడ చూసినా తుప్పలు, పాములు, అస్సలు జిల్లాలో ప్రభుత్వ విద్యా శాఖ అధికారులు ఉంటున్నారా అని విమర్శించారు. ఇదేనా విద్యార్థులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి, జిల్లా కలెక్టర్ కి ఏఐఎస్ఎఫ్ ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఇటువైపు కన్ను కూడా వెయ్యడం లేదని సురేష్ ఆరోపించారు. ఇప్పటికైనా కళాశాల భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. అలాగే ఆర్ఐఓ, ఆర్జెడి లు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ నెల14 కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో జూహితకు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం

రాజమహేంద్రవరం : హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన జాతీయ మహిళా యూత్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో లాలాచెరువు మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని జూహితగుణ 71 కిలోల విభాగంలో 2వ స్థానం సాధించింది. గతంలో రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్స్‌లో రెండు బంగారు పతకాలు సాధించింది. ప్రధానోపాధ్యాయులు ఎ మల్లేశ్వరరావు మరియు పాఠశాల సిబ్బంది మరియు పాఠశాల యాజమాన్య కమిటీ ఆమెను అభినందించారు.

13న బౌద్ధ దమ్మ దినోత్సవం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్థానిక బుద్ధ పార్కు అవరణలో శుక్రవారం బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు పెనుమాల సుధీర్ ఆధ్వర్యంలో ఆదుర్రు బౌద్ధ విహార నందు ఈ నెల 13న జరిగే 68వ బౌద్ధ దమ్మ దినోత్సవ ఫ్లెక్సీ మరియు కరపత్రాలను బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎస్-ఎస్ఆర్ భూపతి పేర్కొన్నారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేడుకల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న బౌద్ధులు లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు మట్టా వెంకట్రావు శరత్ ఎస్ పథ్వీరాజ్ తరపట్ల వెంకటేశ్వర రావు చికురుమిల్లీ కృష్ణ మూర్తి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణించేదెలా?



ఛిద్రమైన లక్ష్మీ పాలెం ప్రధాన రహదారి

ప్రజాశక్తి-రావులపాలెం

అధిక లోడుతో గ్రావెల్ లారీలు రవాణా జరుతుండటంతో రోడ్లుకు గోతుల ఏర్పడి ఛిద్రం అవుతున్నాయి. పొడగట్లపల్లి శివారు లక్ష్మీపాలెం చేరువలో పంటపొలాలు పూడ్చి లేఔట్ వేస్తున్నారు. దీని కారణంగా లారీల్లో భారీ లోడుతో గ్రావెల్ రవాణా వల్ల గ్రామ ప్రధాన రహదారికి గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అకాల వర్షాలు కారణంగా రోడ్డు పై గోతుల్లో నీరు ప్రవహిస్తుండటంతో గ్రామ ప్రజలు ప్రయాణం చేయడానికి ఇబ్బందులుపడుతున్నారు. లేఔట్ నిర్వాహకులు రోడ్డు పై పెద్ద పెద్ద రాళ్ల పరచటం మూలంగా వాహన చోదకులు ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొంది. గ్రామ ప్రజలు, విద్యార్థులు, కార్మికులు నిత్యం ఆ రహదారి వెంబడి వెళ్లాల్సి ఉంది. రోడ్డుపై వెళ్లాలంటే అరచేతిలో ప్రాణం పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధిక లోడుతో లారీలు రవాణా జరుగుతున్న నేపథ్యంలో మంచి నీరు సరఫరా చేసే పైపులైన్లు పగిలి తాగునీటి సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్రజలు అవస్థలు పడుతున్నా అధికారులకు పట్టడంలేదు ఇప్పటికైనా జనజీవనానికి అంతరాయం ఏర్పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No. 54/2022 IN
O.S No. 395/2015

Between
Medapati Veera Raghava Reddy
... Decree Holder
AND
Shaik Jani (Died)
Shaik Asif and three others
.... Judgement Debtor

పై నెంబర్ వాజ్యములో కోర్టు వారి ఆర్డర్ ప్రకారము ఎన్ని పర్యాయములు **E.P. No. 54/2022** లో ఆర్డర్ 21 రూల్ 54 (1) సి పి సి నోటీసులను పంపినప్పటికీ మీకు అమలు జరగనందున కోర్టు వారి ఆర్డర్ ప్రకారము మీకు ఈ పేపర్ ద్వారా పై వాజ్యము **23-10-2024 సం॥రం తేదీన** వాయిదా వున్నదని మీకు తెలియపరచడమైనది. కావున ఆ రోజున **ఉదయం 10:30 ని॥లకు** మీరు స్వయముగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవలెను లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలంగా తెలియపర్చడమైనది.

వక్కలంక సత్యనారాయణమూర్తి
P(V). వాణి శ్రీ, M(T). రాజశ్రీ,
కాకినాడ
10-10-2024
అడ్వకేట్స్, D.No.7-9-29, సాంబమూర్తి వీధి, రామారావుపేట, కాకినాడ. సెల్: 98490 12112

పడిపోయినవి

పెద్దాపురం మండలం, వడ్లమూరు గ్రామానికి చెందిన చక్రవర్తుల సత్యవేణి తెలియజేయునది ఏమనగా – వడ్లమూరు గ్రామంలో నా పేరున సర్వే నెంబరు 100లో 64 గజాల స్థలం రేకుల షెడ్డు కలదు. ఈ రేకుల షెడ్డు స్థలం తాలూకు దస్తావేజుకు సంబంధించిన లింకు దస్తావేజులు నెంబరు 436/1953 మరియు 474/2012 లింకు దస్తావేజులు ది. 29-9-2024న జిరాక్స్‌లు నిమిత్తం వడ్లమూరు నుండి బైక్‌పై పెద్దాపురం వెడుతుండగా పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇట్లు: చక్రవర్తుల సత్యవేణి
W/o. ఏసుబాబు, వడ్లమూరు
పెద్దాపురం మండలం, సెల్: 7386382579

పాస్‌పోర్టు పోయినది

ముమ్మిడివరంకు చెందిన బసనబోయిన అమరనాథ్ అను నేను ముమ్మిడివరం నుండి బస్సులో బయలుదేరి అమలాపురం వెళు తుండగా నెం. **K5698868** గల పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయండి.

బసనబోయిన అమరనాథ్
తండ్రి: కన్నారావు
నేరెళ్ళ అగ్రహారం
ముమ్మిడివరం, ముమ్మిడివరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9000727137

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం మోటార్ ఆక్సిడెంట్స్ క్లయిమ్స్ ట్రిబ్యునల్ మరియు 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎం.వి.ఓ.పి. 98/2023

Between:
Seelam Swathi and Others ***...Petitioners***
మరియు
Tapan Goud and Others ***...Respondents***
To:
Vatturi Venkata Ramana, S/o. Ramayya, D.No. 45-2-14, Vishnalaya Street, Jagannadhapur, Kakinada Urban & Mandal.

పై నెంబర్ కేసులో పైన పేర్కొన్న పిటీషనర్లు మీపై 2వ రెస్పాండెంటుగా పై కోర్టులో మోటారు వాహన చట్టము ప్రకారము నష్ట పరిహారము కోరుతూ పిటీషన్ దాఖలు చేసియున్నారు. మీకు పై కోర్టు వారు ఎన్నిసార్లు తాకీదులు పంపినప్పటికి మీరు తీసుకొనుటలేదు. అందుకు కోర్టు వారి ఆదేశాలు మేరకు మీరు సదరు వ్యాజ్యంలో **ది. 24-10-2024న ఉదయం 10.00 గం॥లకు** స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క సంజాయిషీని తెలియపరచవలసినదిగా ఆదేశించబడినది అని ఈ ప్రకటన ద్వారా తెలియపరచుకొనుచున్నాము. లేనిచో సదరు విషయమై మీ పరోక్షమున తీర్మానించబడును.

B.V.V.SATYANARAYANA RAJU
G.REGAN RAJU
Pithapuram — Advocates, Pithapuram
11-10-2024 — Cell: 8897698128

మహారాజశ్రీ కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. No. 17/2022
E.P.S.R. No. 629/2016
O.S. No. 2/1979

Between:
1 భావన శ్రీరామమూర్తి (died)
2. భావన సత్య వరప్రసాద్, S/o. లేటు శ్రీరామమూర్తి, హిందూ, వయస్సు 45 సం॥లు, డో.నెం. 4-51/3, ముంగండ గ్రామం, పి.గన్నవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా **-పిటిషనర్స్**
AND
R-8: శ్రీమతి చీమలపాటి లక్ష్మి కామేశ్వరి, W/o. సూర్యనారాయణ, వయస్సు 50 సం॥లు, రాజేశ్వరి మాన్‌సన్, డో.నెం. 6-3-595/26 టు 29/103, పద్మావతి నగర్, ఖైరతాబాద్ – 500004.
R-11: శ్రీమతి ఉపద్రష్ట లక్ష్మీకుమారి, W/o. గణపతి అవధాని, వయస్సు 60 సం॥లు, C/o. మిత్రా ఏజన్సీస్, ప్లాట్ నెం. 46, 47, ఫేజ్-3, జవహర్ ఆటోనగర్, సహజ్‌పుర్, విశాఖపట్నం.
R-12: ఉపద్రష్ట రవిచంద్ర, S/o. గణపతి అవధాని, వయస్సు 25 సం॥లు, C/o. మిత్రా ఏజన్సీస్, ప్లాట్ నెం. 46, 47, ఫేజ్-3, జవహర్ ఆటోనగర్, సహజ్‌పుర్, విశాఖపట్నం **-రెస్పాండెంట్స్**

పై నెంబరు E.A. 17/2022 లో (E.P.S.R. No. 629/2016) రెస్పాండెంట్స్‌లపై పిటిషనర్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. ఈ పిటిషన్‌లో రెస్పాండెంట్స్ R8, R11, R12 లకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను త్రిప్పివేయుచున్నారు. పై పిటిషన్ **ది. 08-11-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై కోర్టు నందు పై తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై మీ వాదన తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానం తెలియజేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

MADDIMSETTY V.V.SATYA PRASAD
PITHANI SRINIVASA RAO
GUMMADI KUMAR PRASAD
కొత్తపేట — Advocates, Kothapeta
ది.08-10-2024 — Cell: 7645069999

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 433/2023

Between:
Uppala Tulasi Devi ***...Petitioner***
AND
Gundala Srinu and Others ***...Respondents***
R-2: M/s. Shriram Corporate Service, Prop: S.M.Sreedevi, Owner of the Crime Vehicle Bus bearing No: AP 39 TK 6564, R/o. D.No. 4-35, 1st Floor, Tiruchanoor Road, Tirupati ***...2nd Respondent***

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 04-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.సతీష్‌కుమార్
రాజమండ్రి — అడ్వకేటు, రాజమండ్రి
10-10-24 — సెల్:9493777030

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 784/2023

Between:
1. Kanaparthi Veeralakshmi
2. Kanaparthi Subrahmanyam
3. Rajahmundry Jyothika ***...Petitioners***

AND

R-1: Nurikurthi Nahimya, S/o. Subrahmanyam, Hindu, aged 22 years, R/o. D.No. 17-26-71, NTR Colony, Seethampeta, Rajamahendravaram, East Godavari - 533101.
R-2: Nurikurthi Nagalakshmi, W/o. Subrahmanyam, Hindu, R/o. D.No. 17-26-71, NTR Colony, Seethampeta, Rajamahendravaram, East Godavari - 533101. ***...1, 2 Respondents***

పై నెంబరు పిటిషన్‌లో 1, 2వ రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 11-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.వెంకటేష్
రాజమండ్రి — అడ్వకేటు, రాజమండ్రి
10-10-24 — సెల్:9642030340

మహారాజశ్రీ 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం
O.S. 256 of 2024

Between:
కెనరా బ్యాంకు (పూర్వం సిండికేట్ బ్యాంకు, ప్రస్తుతం కెనరా బ్యాంకులో విలీనమైనది), Rep. by its బ్రాంచి మేనేజరు, రాజమహేంద్రవరం **-వాది**
మరియు
1) తగరంపూడి యువ సాయి మాధురి, D/o. అప్పలరాజు, హిందు, వయస్సు 25 సం॥లు, డో.నెం. 3-595, రామకృష్ణ నగరం, హుకుంపేట, రాజమహేంద్రవరం (జె.సి.జె)
2) తగరంపూడి పద్మజ, W/o. అప్పలరాజు, హిందు, వయస్సు 40 సం॥లు, డో.నెం. 3-595, రామకృష్ణ నగరం, హుకుంపేట, రాజమహేంద్రవరం (జె.సి.జె)
3) తగరంపూడి అప్పలరాజు, S/o. బంగారు రాజు, హిందు, వయస్సు 46 సం॥లు, డో.నెం. 3-595, రామకృష్ణ నగరం, హుకుంపేట, రాజమహేంద్రవరం (జె.సి.జె)

సదరు వాది, ప్రతివాదులపై విద్యా రుణము తీర్చనందున బాకీ వసూలు నిమిత్తమై పై దావా O.S. 256/24 దావా గ్రంథము చేసియున్నారు. సదరు దావాలో మీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు/ సమనులు పంపినను మీరు తీసుకోకుండా జాప్యము చేయుచున్నందున సదరు కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రతివాదులకు ఈ ప్రకటన ద్వారా సమనులు ఇచ్చుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ప్రతివాదులు **ది. 07-11-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ వాదనలు తెలుపుకొనవలెను. లేని ఎడల వారి పరోక్షమందు తీర్మానము చేయబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

పి.ఎ.సూర్యనారాయణమూర్తి
అడ్వకేట్, టి.నగర్, రాజమహేంద్రవరం, సెల్:9491919225